క్లుప్తంగా

భవన నిర్మాణానికి సహకరించాలని వినతి



దేవరకద్ర: మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంఘం భవన నిర్మాణానికి సహకరించాలని శనివారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి ఆ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. దేవరకద్రలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను వారు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు అంజిల్‌రెడ్డి, ఫారూఖ్, రాంపాండు, జమీల్, కుతుబు, నారాయణ, ఫక్రు పాల్గొన్నారు.

రేకుల తయారీ కంపెనీ ప్రారంభం

దేవరకద్రలోని మహబూబ్‌నగర్ రోడ్డులో శనివారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి రేకుల తయారీ కంపెనీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మిషన్‌లో నుంచి రేకులు కట్ అయి రావడంను పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంజిల్‌రెడ్డి, ఫారూఖ్, గోవర్ధన్‌రెడ్డి, రాంపాండు పాల్గొన్నారు.

ఏడాదిపాటు కార్యక్రమాలు నిర్వహిస్తాం

స్టేషన్ మహబూబ్‌నగర్: భారత్ వికాస్ పరిషత్(బీవీపీ) ఏర్పడి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏడాదిపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆసంస్థ పాలమూరు శాఖాధ్యక్షుడు ఎస్.భూషణ్‌పాండే తెలిపారు. జిల్లా కేంద్రంలోని బీవీపీ కార్యాలయంలో శనివారం జరిగిన ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చేనెల 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని డిగ్రీ కళాశాల, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బీవీపీ రాష్ట్ర సలహాదారుడు జి.పాండురంగం, సభ్యులు పి.రమేష్‌చందర్, వీఎస్ఆర్‌కే ప్రసాద్, చంద్రుడు, రాంచందర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అందరికీ విద్యను అందించడమే లక్ష్యం

హన్వాడ: కులం, మతం, ప్రాంతం, వర్గాలకతీతంగా అందరికీ విద్యను అందించడమే లక్ష్యమని బుద్ధాలైట్ ఇంటర్నేషనల్ అసోసియేషన్(బీఎల్ఐఏ) ఏషియా చాప్టర్ వినరబుల్ ఛూమస్ అన్నారు. శనివారం మండలంలోని గొండ్యాల్, కొనగట్టుపల్లి, తిర్మలగిరిలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు బూట్లు, శ్యాండిల్స్, ఫుడ్ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఆసంస్థ ప్రతినిధులు మాతాజీ ఉపెక్క, డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, నాగయ్య, బాలకిష్టయ్య, సుజాత బర్వా, సునీల్‌బర్వా పాల్గొన్నారు.

వేణుమాధవ్‌కు నివాళి

జడ్చర్ల టౌన్: మిమిక్రీ కళాకారుడు నేరెళ్ల వేణుమాధవ్ జయంతి పురస్కరించుకుని స్థానిక సరస్వతి శిశుమందిరంలో సంస్కారభారతి ఆధ్వర్యంలో శనివారంఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్కారభారతి సభ్యుడు రాధాకృష్ణ, పాఠశాల హెచ్ఎం వెంకటయ్య, ఉపాధ్యాయులు కళావతి, రజిత, వనజ, జ్యోతి పాల్గొన్నారు.

అబ్దుల్ ఖాదర్‌షా ఉర్సు ప్రారంభం



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని హజ్రత్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్‌షా బాబా రహెమతుల్లా అలై 86వ ఉర్సు శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు గుస్లే షరీఫ్ (జలాభిషేకం) నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జామియ నిజామియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు ముఫ్తి ఖలీల్ అహ్మద్, ప్రొఫెసర్ ముఫ్తి జియావుద్దీన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మహ్మద్ అబ్దుల్ జమీర్ ఖాద్రీ, ఆలిండియా సున్ని ఉలేమా మషాయఖ్ బోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా మొహిసిన్‌పాష ఖాద్రీ, వారిస్‌పాష పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రి వర్గం నుంచి తొలగించాలి

మిడ్జిల్: అమిత్‌షాను మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్యయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. బీజేపీ విధానం సైతం అమిత్‌షా వ్యాఖ్యలతో బహిర్గతమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, బాలస్వామి, చెన్నయ్య, వెంకటేష్, భారతమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు

● అదనపు డీఆర్‌డీఓ ముషాహిద బేగం



చిన్నచింతకుంటలో ప్రజావేదిక నిర్వహిస్తున్న డీఆర్‌డీఓ ముషాహిద బేగం

చిన్నచింతకుంట: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని అదనపు డీఆర్‌డీఓ ముషాహిదబేగం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ 14వ రౌండ్ ప్రజావేదిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ఫీల్డ్‌అసిస్టెంట్లు కూలీల సంఖ్య, పనుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. సామాజికనిఖీలో అవకతవకలు ఉన్నట్లు కనిపిస్తున్నాయని అన్నారు. ఏపీడీ శ్రీపాద, విజిలెన్స్ అధికారి ప్రేమలత, ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఏపీఓ నవీన్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన



సీఎం ముఖచిత్రాలను పెట్టుకుని నిరసన తెలుపుతున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్ : జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద సమగ్రశిక్ష ఉద్యోగులు 18వ రోజు అయిన శనివారం వినూత్న నిరసన చేపట్టారు. ఈమేరకు తమ నిరసనను సీఎం రేవంత్‌రెడ్డికి తెలిసేలా తమ ముఖాలకు రేవంత్‌రెడ్డి చిత్రపటం ఉన్న పేపర్లను ముఖాలకు పెట్టుకుని నిరసన తెలిపారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డిని సమగ్రశిక్ష సంఘం నాయకులు కలిసి సమస్యలను వివరించారు. దీనిపై స్పందించిన వారు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని, త్వరలో అసెంబ్లీ సమావేశాలు ఉన్నందుకు సీఎం దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని, పరిష్కరించేందుకు కృషిచేస్తామని, త్వరలో ఉద్యోగులకు తీపికబురు అందుతుందని తెలిపారు. నాయకులు శ్రీనివాస్‌లు, యాదగిరి, ఎండీ విక్రమ్, చంద్రశేఖర్, హర్షవర్ధన్, చెన్నయ్య పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా సమన్వయకర్త బిచ్చారెడ్డి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. వారి టెంట్లను ప్రభుత్వం దౌర్జన్యంగా తొలగించడం నియంత పాలనకు నిదర్శనమని తెలిపారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

● టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్



మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తాలో ధర్నా చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. రెండు రోజుల సమ్మెలో భాగంగా శనివారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా నిర్వహించిన టోకెన్ సమ్మె విజయవంతమైందన్నారు.ఈ టోకెన్ సమ్మె కన్నా ముందు రాష్ట్ర పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి లోకేష్‌కుమార్, కార్యదర్శి సుజనలను కలిసి రాష్ట్రవ్యాప్తంగా రెండు నుంచి ఏడు నెలల వరకు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరినా నేటికీ స్పందించలేదన్నారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి సి.వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతి కార్మికుల జీఓ 51 సవరించాలని, అలాగే జీఓ 60ప్రకారం వేతనాలివ్వాలని కోరారు. ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు బాలు, వెంకట్రాములు, తిమ్మయ్య, రంగయ్య, గంగపురి, ఎల్లమ్మ, చెన్న య్య, పెంటయ్య, శ్రీను, బాలురాజు,వెంకటయ్య, ఆంజనేయులు,బాలమ్మ, రాజమ్మ పాల్గొన్నారు

కోయిల్‌కొండ: పోరాటాలు, ఉద్యమాల ద్వారానే కార్మికుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తెలంగాణ ప్రగతిశీల కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎదురింటి నర్సింహులు అన్నారు. టోకెన్ సమ్మెలో భాగంగా ఎంపీడీఓ కాళప్పకు కార్మికులు వినతిపత్రం సమర్పించారు. కార్మిక సంఘం నాయకులు చెన్నయ్య, శ్రీను, వెంకటయ్య, గోపాల్, బాలకృష్ణయ్య, కురుమూర్తి, రాందాస్, వడెన్న, లక్ష్మమ్మ, చెన్నయ్య, అంజి పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: గ్రామ పంచాయతీల్లో ఎన్నో ఏళ్లుగా తక్కువ వేతనాలకు పనిచేస్తూ అవస్థలు పడుతున్నామని పంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల తహసీల్దార్ కార్యాలయం ముందు వారు ఆందోళన చేపట్టారు.

ఇబ్బందులు పడుతున్నారు..

చిన్నచింతకుంట: పంచాయతీ కార్మికులు నాలుగు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రన్న, కొండన్న ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం చిన్నచింతకుంట మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డికి వారు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దేవదానం, పంచాయతీ కార్మికులు కుర్మన్న, రాములు, అంజన్న, కొండన్న, వెంకటన్న తదితరులు ఉన్నారు.

ఎంత ప్రమాదకరమో..

● సిగ్నల్‌గడ్డలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు



జడ్చర్ల: స్థానిక సిగ్నల్‌గడ్డ నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం. ఇలాంటి చోట ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు ప్రమాదకరంగా మారాయి. శనివారం ఓ ఫ్లెక్సీ రోడ్డుపై అడ్డంగా సగం వరకు పడిపోయింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రోడ్డుపై వెళ్లే వారు అడ్డంగా పడిన ఫ్లెక్సీని తొలగించాల్సి వచ్చింది. ఫ్లెక్సీల ఏర్పాటుచేసినప్పుడు ప్రమాదభరితంగా మారకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

డివైడర్‌ను ఢీకొట్టిన కారు

● తప్పిన పెను ప్రమాదం

మిడ్జిల్: మండలంలోని రాణిపేట్ గ్రామం వద్ద శుక్రవారం ఓకారు డివైడర్‌ను ఢీకొట్టింది. కారు ఎయిర్‌బెల్స్ ఓపెన్ కావడంతో పెను ప్రమా దం తప్పినట్లు ఎస్‌ఐ శివనాగేశ్వర్‌నాయుడు తెలిపారు. వివరాలు.. హైదరాబాద్‌కు చెందిన వారు కారులో జోగుళాంబ అమ్మవారి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారు ధ్వంసం కాగా అందులో ఉన్నవారు అంతా క్షేమంగా ఉన్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

జ్ఞానేశ్వర్‌కు వీసీ అభినందనలు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీ (పీయూ) కెమిస్ట్రీ విభాగంలో అధ్యాపకుడిగా జ్ఞానేశ్వర్‌ను వీసీ శ్రీనివాస్ శనివారం అభినందించారు. జ్ఞానేశ్వర్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ పార్థసారథి ఆధ్వర్యంలో ఆయన 'సింథసిస్ ఆఫ్ న్యూ ఆర్గానిక్ చార్జీ ట్రాన్స్‌ఫార్మ్ కాంప్లెక్స్' అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించినందుకు డాక్టరేట్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ చెన్నప్ప, అధ్యాపకులు పాల్గొన్నారు.

నారుమడులకు ఫంగస్‌లు వచ్చే అవకాశాలు

● జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు



అప్పంపల్లిలో వరి నారుమడులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు

చిన్నచింతకుంట: ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో వరి నారుమడులకు వివిధ రగాల ఫంగస్‌లు వచ్చే అవకాశాలు ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం కౌకుంట్ల మండలంలోని అప్పంపల్లిలో వరి నారుమడులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నారుమడుల్లో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నారు పెరుగుదలకు ఉదయం ఫ్రెష్‌గా నీరు పెట్టి సాయంత్రం తీయాలని అన్నారు. సాయంత్రం వేళల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటే కవర్లు కప్పకోవాలన్నారు. రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించుకోవచ్చన్నారు. మండల వ్యవసాయాధికారి శివకుమార్, ఏఈఓ ప్రవళిక, రైతులు ఉన్నారు.

టీచర్లను నియమించాలని విద్యార్థినుల ధర్నా



నవాబుపేటలో ధర్నా చేస్తున్న కేజీబీవీ విద్యార్థినులు



మహబూబ్‌నగర్ మండలం కోడూర్ కేజీబీవీలో ధర్నా చేస్తున్న విద్యార్థినులు

మహబూబ్‌నగర్ రూరల్: మా టీచర్లు మాకు కావాలి అంటూ కేజీబీవీ విద్యార్థినులు ఆందోళన బాట పట్టారు. శనివారం మండలంలోని కోడూర్ గ్రామశివారులో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) విద్యార్థినులు పాఠశాల ఆవరణలో ధర్నా చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ ఉపాధ్యాయుల డిమాండ్లను అంగీకరించి వారితో సమ్మె విరమణ చేయించి తమకు పాఠాలు బోధించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న ఎంఈఓ కృష్ణయ్య వారితో ధర్నాను విరమింపచేసేందుకు అష్టకష్టాలు పడ్డారు.

■ మిడ్జిల్, కోయిల్‌కొండ మండల కేంద్రాల్లో కేజీబీవీ విద్యార్థినులు ఆందోళన చేశారు. తమ టీచర్లను తమకు వెంటనే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా

నవాబుపేట: ఉపాధ్యాయుల కోసం విద్యార్థినులు ఆందోళనకు దిగారు. శనివారం మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు కేజీబీవీ విద్యార్థినులు ధర్నా చేశారు. టీచర్లు సమ్మెలో ఉండగా వారికి బదులు ఇతర పాఠశాలల నుంచి ఉపాధ్యాయులను కేజీబీవీకి పంపుతున్నారు. దీంతో విద్యార్థినులు మా టీచర్లు మాకు కావాలంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు కొన్ని గంటల పాటు వారు ఆందోళన చేశారు. అధికారులు నచ్చజెప్పినా వినలేదు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ జయరాంనాయక్, ఎస్‌ఐ విక్రమ్ వారికి నచ్చజెప్పి పాఠశాలలోకి పంపించారు. త్వరలో పరీక్షలు ప్రారంభం కానున్న తరుణంలో సమస్యను పరిష్కరించాలని అధికారులు జిల్లా ఉన్నతాధికారులకు సూచించారు.

అర్హులను ఎంపిక చేయండి

● గృహ నిర్మాణ శాఖ పీడీ భాస్కర్



జడ్చర్ల నిమ్మబావిగడ్డలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న గృహనిర్మాణ శాఖ పీడీ భాస్కర్

జడ్చర్ల/ జడ్చర్ల టౌన్: ఇళ్లు లేని అర్హులైన దరఖాస్తు దారులను గుర్తించి ఎంపిక చేయాలని గృహ నిర్మాణ శాఖ పీడీ భాస్కర్ సూచించారు. శనివారం 18వ వార్డులోని నిమ్మబావిగడ్డ ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈసందర్భంగా పీడీ ఇంటింటికి వెళ్లి దరఖాస్తు దారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ ఈఈ నాగేంద్రంగౌడ్, ఏఈ కుమార్, వార్డు కౌన్సిలర్ రహీమొద్దీన్, వార్డు అధికారి కృష్ణయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఖయ్యూం పాల్గొన్నారు.

అధికారులకు అభినందనలు

నవాబుపేట: మండలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శనివారం హౌసింగ్ డిప్యూటీ ఈఈ నర్సింహులు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే లక్ష్యానికి చేరువ కావడంతో సర్వే అధికారులను ఆయన అభినందించారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శుల బృందం సైతం సర్వేలో చురుకుగా పనిచేయటంతో లక్ష్యానికి దగ్గరగా వచ్చారని ఆయన వివరించారు. వంద శాతం టార్గెట్ పూర్తిచేయడానికి కష్టపడాలని సూచించారు. ఎంపీడీఓ జయరాంనాయక్, పంచాయతీ సిబ్బంది నరేష్‌గౌడ్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

రూ.14.20 లక్షలు పలికిన టెండర్

● 3 నెలల కాలానికి దక్కించుకున్న జన్ను విజయ్‌కుమార్



వేలం పాటలు నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లాకేంద్రంలో వచ్చే మూడు నెలల కాలానికి వివిధ చికెన్ దుకాణదారుల నుంచి వ్యర్థాలను సేకరించేందుకు గాను తాజాగా శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో వేలం నిర్వహించారు. కాగా, అత్యధికంగా రూ.14.20 లక్షలకు జన్ను విజయ్‌కుమార్ పాట పాడి దక్కించుకున్నారు. ఈ వేలంలో మొత్తం ఆరుగురు టెండరుదారులు పాల్గొనగా అరుపుల నాగరాజు రూ.14.15 లక్షలకు పాట పాడారు. వాస్తవానికి ఈ ఏడాది జూన్ 25న తొమ్మిది నెలలకు గాను నిర్వహించిన వేలంలో ఖాజా గయాసుద్దీన్ రూ.15.30లక్షలకు దక్కించుకున్నారు. పట్టణంలోని కొందరు చికెన్ దుకాణదారులు తమకూ కొంత కమీషన్ ఇవ్వాలని పట్టుబట్టడంతో ఇటీవల ఆయన ఈటెండర్‌ను రద్దుచేసుకున్నారు. ఆ తర్వాత ఈనెల 24న టెండర్‌కు సిద్ధంగా కాగా రూ.పది లక్షలు కనీస ధర చెల్లించలేమని టెండరుదారులు పేర్కొనడంతో వాయిదా పడింది. చివరకు ఇప్పుడు నిర్వహించిన వేలంలో కనీస ధర రూ.8లక్షల నుంచి మొదలుపెట్టినా రూ.14.15లక్షలకు చేరడం గమనార్హం. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వజ్రకుమార్‌రెడ్డి, గురులింగం, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజాపూర్: స్థానిక 33కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ శాఖాధికారి వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంతో పాటు ముదిరెడ్డిపల్లి, మల్లేపల్లి, చెన్నవెల్లి, కుచ్చర్‌కల్, ఇబ్రహింపల్లి, సింగమ్మగడ్డతండా, నర్సింగ్‌తండాతో పాటు సాల్‌గుత్తిఫీడర్ పరిధిలోని ఇతర పరిశ్రమలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఫొటోగ్రాఫర్ల కార్యవర్గం ఎన్నిక

మిడ్జిల్: మండల ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ కార్యవర్గంను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా మహేష్, గౌరవాధ్యక్షులుగా వెంకటసాగర్, ఉపాధ్యక్షుడుగా ముబీన్, ప్రధాన కార్యదర్శిగా బాల్‌రాజ్, కోశాధికారిగా కళ్యాణ్, ప్రచారకార్యదర్శిగా మక్సూద్, కార్యదర్శులుగా రాజు, పరశురాం, ఆంజనేయులు, అల్లాజీని ఎంపిక చేశారు. అనంతరం కొత్త, పాత కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీనివాస్, కృష్ణ,రవింద్ర, సురేష్, మహేష్, యాదయ్య, శ్రీశైలం, ప్రవీణ్, శుకూర్, సిద్ధికి, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను త్వరగా పరిష్కరిస్తాం

జడ్చర్ల టౌన్: ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషిచేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత అన్నారు. 12వ వార్డు శ్రీనివాసకాలనీలో రూ.4లక్షలతో చేపట్టిన మురుగు కాల్వ నిర్మాణపనులకు శనివారం కౌన్సిలర్ రఘురాంగౌడ్‌తో కలిసి ఆమె భూమిపూజ చేశారు. అనంతరం 3వ వార్డులో పర్యటించారు. ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా మురుగుకాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, సతీష్, కుమ్మరి రాజు, రమేష్, లత, వార్డు అధికారి రమేష్ పాల్గొన్నారు.

క్యాలెండ్ ఆవిష్కరణ



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: టీపీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్టు హౌస్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని ప్రయోజకులు చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు భూపతిసింగ్, శ్యాంసుందర్, రామకృష్ణ, శ్యాంబాబు, రమాకాంత్ పాల్గొన్నారు.

అజ్మీర్ దర్గాకు చాదర్



జడ్చర్ల: ముస్లింలు పవిత్రంగా భావించే అజ్మీర్ దర్గాకు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చాదర్, గలాఫ్ పంపించారు. శనివారం జడ్చర్లలోని తన నివాసంలో అజ్మీర్ వెళ్తున్న ముస్లింలు ఆయనను కలిశారు. వారితో కలిసి ప్రార్థనలు చేసిన అనంతరం చాదర్, గలాఫ్‌ను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కౌన్సిలర్లు జ్యోతి, శ్రీశైలమ్మ, లత, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ దానిష్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లా కేంద్రంలోని అయ్యప్ప కొండపై అయ్యప్ప మాలధారులకు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద అయ్యప్ప మాలధారులకు అన్నప్రసాదం వడ్డించారు. అంతకుముందు ప్రత్యేక పూజలు చేశారు.

నేడు అయ్యప్పకొండపై మహా పడిపూజ

మహమ్మదాబాద్: స్థానిక అయ్యప్పకొండ (కాంతి మలశిఖరం)పై ఆదివారం మహా పడిపూజ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు అనంతయ్యగుప్త శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈపూజకు పరిగి ఎమ్మెల్యే డా.టీ.రామ్మోహన్‌రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండావిశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి హాజరు అవుతారన్నారు. భక్తులు, అయ్యప్ప మాలధారులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రెండు రోజులు నీటి సరఫరా బంద్

దేవరకద్ర: మిషన్ భగీరథ పైప్‌లైన్ల మరమ్మతు కారణంగా రెండు రోజులు నీటిసరఫరాను నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ డివిజన్ అధికారి పుట్ట వెంకట్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరికల్ నుంచి నారాయణపేట వెళ్లే పైప్‌లైన్‌లో రెండు చోట్ల లీకేజీలు ఉండటంతో వాటిని మరమ్మతులు చేస్తామన్నారు. దీంతో ఆదివారం(29వ తేదీ) సాయంత్రం 6గంటల నుంచి మంగళవారం(31వ తేదీ) సాయంత్రం 6గంటల వరకు నీటి సరఫరాను బంద్ చేస్తున్నామని అన్నారు. దేవరకద్ర, మక్తల్, నారాయణపేట నియోజకవర్గాల పరిధిలో 245 గ్రామాలకు నీటి సరాఫరా ఉండదని తెలిపారు. దేవరకద్ర మండలంలో పూర్తిగా, కౌకుంట్ల, చిన్నచింత కుంట మండలాల్లో పాక్షికంగా నీటి సరాఫరా ఉండదని, ప్రజలు గమనించాలని కోరారు.

బహిరంగ ప్రకటన

Smt. Katravath Chini Bai W/o Katravath Shankar, aged 31 years, Occ: House hold R/o H.No. 3-373, Margampet thanda village, Mohammadabad Mandal, Mahabubnagar dist. ... LOAN ...

All that the part & parcel of residential house no. 1-1, total extent 202.88 sq yards, RCC roof plinth area 675.34 sq.ft., situated within the limits of Margampet thanda, Margampet village, Mohammadabad Mandal, Mahabubnagar Dist.
East: House of M.Shiva, West: GP Road
North : House of K.Manusha,
South : Land of Badriya Naik

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
మహబూబ్‌నగర్ మహ్మద్ తౌసిఫ్ అలీ - 73969 95582
కోస్గి కె. రమేష్ - 99486 98552
జడ్చర్ల సి. అంజనేయులు - 80966 88450

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : జి. శివుడు, యాడ్స్ మేనేజర్ - 9951602029
రంజిత్ కుమార్ - 90102 34478
కేశవులు - 90105 22215
శ్రీశైలం - 97051 35557
వెంకటయ్య - 90108 69797